# వర్కింగ్ జర్నలిస్ట్
## సమాచార స్రవంతి

సంపుటి: 14 సంచిక: 02 ఫిబ్రవరి 2025 వెల: రూ. 5/-




కర్నూలులో జరిగిన ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సమావేశ దృశ్యం



పార్వతీపురం జిల్లాలో ప్రజాశక్తి విలేకరిపై దాడిని ఖండిస్తూ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టు ప్రతినిధులు



విశాఖపట్నంలో ఫెడరేషన్ మీడియా డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హరీంద్ర





ఏలూరులో ఫెడరేషన్ మీడియా డైరీని ఆవిష్కరించిన శాసనసభ్యులు బడేటి చంటి, జిల్లా ఎస్పి కె.ప్రతాప్ శివకిశోర్



పార్వతీపురంలో ప్రజాశక్తి మక్కువ విలేకరిపై జరిగిన దాడిని ఖండిస్తూ విశాఖపట్నంలో డిఐజి కార్యాలయానికి ప్రదర్శనగా

# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

సంపుటి: 14 ఫిబ్రవరి 2025 సంచిక: 2

## లోపలి పేజీల్లో...


| | |
|---|---|
| హక్కుల చట్టాల రద్దు అన్యాయం ............. | 4 |
| జర్నలిస్టులపై పెరుగుతున్న దాడుల సంస్కృతి ............ | 5 |
| జర్నలిస్టు ఇంటికెళ్లి కబ్జాదారుల దౌర్జన్యం ............................... | 6 |
| ప్రజాశక్తి విలేకరిపై దాడి ....................... | 7 |
| జర్నలిస్టుల సంక్షేమం ఎపిడబ్ల్యుజెఎఫ్ ధ్యేయం ........... | 10 |
| సురక్షిత వాతావరణంలో బాధ్యతాయుతంగా పని ......................... | 11 |
| వికటన్ వెబ్‌సైట్ బ్లాక్ ...................... | 13 |
| జర్నలిస్టుల హక్కుల రక్షణకు ఐక్యపోరాటం .................................. | 16 |
| సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక ................ | 18 |
| ఫెడరేషన్ చిత్తూరు జిల్లా కమిటీ ఎన్నిక ..................... | 22 |
| జర్నలిస్టులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి ....... | 25 |
| హక్కుల సాధనకు ఉద్యమాలే శరణ్యం ...... | 28 |



**సంపాదకులు**

ఎ.అమరయ్య

**వర్కింగ్ ఎడిటర్స్**

ఎన్.కొండయ్య ఎం.ఎ.రవూఫ్

**సంపాదకవర్గం**

| | |
|---|---|
| జి.ఆంజనేయులు | ఎస్.వెంకట్రావు |
| వి.నవీన్‌రాజ్ | ఎమ్. శ్రీనివాస్ |
| బి.ఎన్.ప్రసాదరావు | వి.గోపి |
| వి.రామారావు | ఆర్.రామాంజనేయులు |
| బి. ఈశ్వరరావు | కె.వేణుగోపాలరావు |
| టి.మద్దులేటి | వి.భక్తవత్సలం |
| ఒ.శాంతి | ఎస్.మురళీశంకర్ |
| కె.ఎస్.శంకరరావు | జి. శీనుబాబు |
| డి.మధుసూదనరావు | |

డిజైనర్:

PUBLISHED, PRINTED AND EDITED BY
G. Anjaneyulu on behalf of
Andhra Pradesh Working
Journalists Federation
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi
Sapphire, Golconda 'X' Roads,
Musheerabad, Hyderabad-500 020, A.P.

PRINTED AT
Prajashakthi, M.B. Bhavan, Near RTC Cross
Roads, Hyderabad-500 020.

EDITOR
A.Amaraiah
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9347921291
RNI No. APMUL/2009/37690


# ప్రశ్నించడమే నేరమా?!

జర్నలిస్టులపై దాడులు సర్వసాధారణమైపోయాయి. గతంతో సంఘ వ్యతిరేక శక్తులను పురికొల్పి దాడులకు పాల్పడితే ఇప్పుడు నేరుగా ఆయా వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారే తెగబడి బెదిరింపులు, దాడులు చేస్తున్నారు. దీనికి కారణం ప్రశ్నించడం. ప్రశ్నిస్తే సరయిన సమాధానం చెబితే సరిపోతుంది. సమాధానం చెప్పి మంచిపేరు తెచ్చుకోవచ్చు. వారికి మీడియా ద్వారా తగిన ప్రచారం కూడా లభిస్తుంది. కానీ సమాధానానికి బదులు బెదిరింపులకు దిగుతున్నారు. ప్రశ్నించే పరిస్థితే లేకుండా చేస్తే సరిపోతుందనుకుంటున్నారు. జర్నలిస్టు వృత్తికి మూలం ప్రశ్న. ప్రశ్నించడం ద్వారా మాత్రమే సకల సమాచారం రాబట్టడం జర్నలిస్టు వృత్తి. సమాధానాలు చెప్పలేని ప్రశ్నలుంటే వారికి ఎక్కడ పరిష్కారం లభిస్తుందో వెతకడం రాజకీయ నాయకులు, అధికారుల పని. ఆ పని చేయడం మానేసి దాడులకు దిగడం సమంజసం కాదు. మీ ప్రాంతంలో ఇసుక మాఫియాను ఎందుకు అడ్డుకోలేకపోతున్నారంటే అసహనం.... నా పేరు పెద్ద నాయకులతో పాటు సమానంగా ఎందుకు వేయలేదని ఆగ్రహం... నియోజకవర్గంలో చక్రం మొత్తం నేనే తిప్పుతున్నాను కనుక అందరికంటే నాపేరు అగ్రభాగాన ఎందుకు లేదని హుంకరింపు.... ఇంతటితో ఆగడం లేదు. పార్వతీపురం జిల్లా మక్కువ మండలంలో ప్రజాశక్తి విలేకరిగా పనిచేస్తున్న రామారావు రాసిన వార్తపై స్థానిక తెలుగుదేశం నాయకుడు వేణుగోపాలనాయుడు ఆగ్రహంతో చిందులు తొక్కాడు. దాడి చేసి కొట్టాడు. వ్యతిరేకవార్తలు రాస్తే ప్రాణం తీస్తానని హెచ్చరించాడు. ఈ సంఘటనపై రాష్ట్రంలోని జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రమంతటా నిరసనలు, ఆందోళనలు వెల్లువెత్తాయి. మన రాష్ట్రంలో పరిస్థితి ఈ విధంగా ఉంటే పొరుగున ఉన్న చత్తీస్‌గడ్‌లో ఎన్‌డిటివి విలేకరి, బస్తర్ టైమ్స్ అని యూట్యూబ్ ఛానల్ నడుపుతున్న జర్నలిస్టు ముఖేష్‌ను రోడ్డు కాంట్రాక్టరు అనుచరులు ముక్కలుగా నరికి శరీరభాగాలను ఛిద్రం చేసి సెప్టిక్ ట్యాంకులో వేసారు. ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్‌లో రాఘవేంద్ర బాజ్‌పేయి అనే దైనిక్ జాగరణ్ దినపత్రిక జర్నలిస్టును నడిరోడ్డుపై కాల్చి చంపారు. ప్రశ్నించడమే నేరంగా మారింది. అందుకు ప్రాణాల్ని బలి తీసుకునేందుకు వెనకాడ్డం లేదు. జర్నలిజం వృత్తిలో కొనసాగడం ప్రాణాంతకంగా మారుతోంది. ఈ పరిస్థితుల్ని అధిగమించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటు ఇవ్వాలి. అన్ని రాజకీయ పక్షాలు, ప్రజాస్వామిక శక్తులు ప్రశ్నించే గొంతుక మూగపోకుండా చూడాల్సి ఉంది. జర్నలిస్టులపై దాడుల నిరోధానికి వీలుగా చట్టబద్ధమైన రక్షణ కావాలని నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు కేంద్రాన్ని కోరుతోంది. విధినిర్వహణలో ఉండే ప్రభుత్వ ఉద్యోగికి దాడుల విషయంలో ఎటువంటి చట్టబద్ధ రక్షణ ఉంటుందో అలాంటి ఏర్పాటు విధినిర్వహణలో ఉన్న జర్నలిస్టుకు అవసరమని పాలకులు గుర్తించాలి.




# హక్కుల చట్టాల రద్దు అన్యాయం

దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం ఉన్న కార్మిక చట్టాలను రద్దు చేయడం సరైంది కాదని తక్షణం కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు డిమాండ్ చేశారు.. కర్నూలు నగరంలోని లలిత కళ సమితిలో ఫిబ్రవరి 12వ తేదీ ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ నాగేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు భద్రత కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ప్రభుత్వాలు జర్నలిస్టులపై కక్ష కట్టి అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని అన్నారు. దేశంలో అనేక రాష్ట్రాలు జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం కూడా పెన్షన్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్టంలోని ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ఇచ్చిన హామీ అమలుచేయడంలో కాలయాపన చేస్తున్నాయన్నారు. తక్షణం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. రాష్టంలోని అర్హులైన వారికి అక్రిడేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల హక్కుల సాధనకోసం సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని

## కార్మిక చట్టాలు పునరుద్ధరించాలి

కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి టి.మద్దిలేటి, రాష్ట్ర నాయకులు బి.గోరంట్లప్ప, కె.బి శ్రీనివాసులు, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు డి.హుస్సేన్, సీనియర్ నాయకులు పానుగంటి చంద్రయ్య, పాణ్యం నియోజకవర్గ కార్యదర్శి సుజాత, ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షుడు షబ్బీర్, ఆదోని నియోజకవర్గ నాయకులు తిమ్మప్ప, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు చంద్రమోహన్, మధు, బ్రహ్మయ్య, సునీల్ కుమార్, కర్నూలు నగర కార్యదర్శి ఎర్రమల, తదితరులు పాల్గొన్నారు.

ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక లలిత కళ సమితిలో నగర అధ్యక్షుడు శివకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం నూతన కమిటీగా కర్నూలు నగర గౌరవాధ్యక్షులుగా బి.శివకుమార్,(ప్రెస్ పవర్) నగర అధ్యక్షుడుగా శివశంకర్ (సాక్షి) నగర కార్యదర్శిగా ఎర్రమల, (మీడియా నాడీ) కోశాధికారిగా జగదీష్ (పీపుల్స్ మోటివేషన్) ఉపాధ్యక్షులుగా పరుశురాం (ప్రెస్ పవర్) బాబు (మీడియా నాడీ), సహాయ కార్యదర్శులుగా వెంకటేష్ (సూర్య) రమేష్ (పీపుల్స్ మోటివేషన్) ఈ.సి మెంబర్స్‌గా నర్సిరెడ్డి, శ్రీరామ్, నాగరాజు, రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



# జర్నలిస్టులపై పెరుగుతున్న దాడుల సంస్కృతి

“ప్రజాస్వామ్య వ్యవస్థకి నాలుగో మూల స్తంభంగా వినుతికెక్కిన మీడియా నేడు ఆటుపోట్లను ఎదుర్కొంటోంది. సమాచారాన్ని చేరవేయడం ద్వారా జనాన్ని జాగృత పరిచి, సమాజాన్ని చైతన్యవంతం చేసే బృహత్తర బాధ్యత నిర్వర్తించే జర్నలిస్టులు అనేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఒక విధంగా జర్నలిస్టులు అభద్రతతో కూడిన సంక్లిష్ట పరిస్థితుల్లో విధులు నిర్వర్తిస్తున్నారన్నది కాదనలేని సత్యం. వాస్తవాలను వెలుగులోకి తీసుకొచ్చే క్రమంలో కొన్నిచోట్ల భౌతిక దాడులకు గురవుతున్నారు. మరికొన్ని చోట్ల దాడులకు గురై బలవుతున్నారు.ఇటీవల కాలంలో దేశంలోనూ, రాష్ట్రంలోనూ జర్నలిస్టులపై దాడులు పెరిగిపోయాయి. దూషణల నుంచి దాడులకు తెగబడే సంస్కృతి జడలు విప్పుతోంది. ఈ పోకడ వర్కింగ్ జర్నలిస్టులకు వృత్తి పరమైన విపత్తుగానే పరిగణించాలి.”

ఇటీవల మన్యం పార్వతీపురం జిల్లా మక్కువ

## మక్కువ ప్రజాశక్తి విలేకరికి అండగా ఏపీడబ్ల్యూజేఎఫ్

ప్రజాశక్తి విలేకరి మల్యాడ రామారావుపై ఓ రాజకీయ నాయకుడు భౌతిక దాడి చేయడమే కాకుండా చంపుతానని బెదిరించడం ఈ నయా సంస్కృతికి పరాకాష్టగా చెప్పుకోవచ్చు. మక్కువ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు విధినిర్వహణలో ఉన్న అదే మండలానికి చెందిన ప్రజాశక్తి విలేకరి మల్యాడ రామారావుపై భౌతిక దాడికి తెగబడ్డారు. తనతోపాటు, తమ నాయకులకు వ్యతిరేకంగా కథనాలు రాస్తున్నావంటూ ఆగ్రహంతో ఊగిపోతూ చంపుతానని బహిరంగంగా బెదిరించడం జర్నలిస్టు సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వెంటనే స్పందించింది. ఘటనను తీవ్రంగా పరిగణించింది.బాధిత జర్నలిస్టుకు అండగా నిలవడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా



**ధవళేశ్వరపు రవికుమార్**
ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఏపీడబ్ల్యూజేఎఫ్
విశాఖ జిల్లా
కన్వీనర్, మన్యం పార్వతీపురం జిల్లా

నిరసనలకు పిలుపునివ్వడం ద్వారా సంఘటన తీవ్రతను ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లింది.

ఘటన జరిగిన ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి, దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేసింది. జిల్లా ఉన్నతాధికారులకు ఫెడరేషన్



నాయకులు వినతి పత్రాలు అందజేశారు. అంతేకాకుండా విశాఖపట్నంలోనూ ఏపీడబ్ల్యూజేఎఫ్, అనుబంధ సంఘాలలైన బ్రాడ్ కాస్టింగ్ అసోసియేషన్, చిన్న పత్రికల సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, అక్కడి నుంచి రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి కార్యాలయానికి జర్నలిస్టులు ర్యాలీగా వెళ్లారు. దాడికి పాల్పడిన వేణుగోపాల్ నాయుడును అరెస్టు చేయాలని, బాధిత పాత్రికేయుడు రామారావుకు న్యాయం చేయాలని కోరుతూ డీఐజీ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఇక్కడితో విడిచి పెట్టకుండా బాధితుడికి న్యాయం జరిగే వరకూ పోరాటాన్ని కొనసాగించాలన్న కృతనిశ్చయంతో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఉంది. జర్నలిస్టులకు అండగా రక్షణ చట్టాన్ని ప్రభుత్వం తీసుకురావడంతోపాటు జిల్లాల్లో కలెక్టర్ చైర్మన్ గా అటాక్స్ కమిటీలను పునరుద్ధరించాలన్న డిమాండ్లను బలంగా వినిపిస్తూ సర్కారుపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది. జర్నలిస్టులకు అండగా నిలిచి వారికి ధైర్యాన్ని ఇవ్వటమే కాకుండా న్యాయం జరిగే వరకూ పోరాడే దిశగా ఏపీడబ్ల్యూజేఎఫ్ కృషి నిరంతరం సాగుతుంది.

# జర్నలిస్టు ఇంటికెళ్లి కబ్జాదారుల దౌర్జన్యం



దువ్వాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్న రామారావు, ఫెడరేషన్ నాయకులు

ఇటీవల జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడటం, దాడులకు తెగబడటం వంటి ఘటనలు తరుచుగా చోటుచేసుకుంటున్నాయి. తాజాగా గాజువాక ప్రాంతంలో ఇటువంటి సంఘటనే జరిగింది.

గాజువాక ప్రాంతంలో కొంతమంది గెడ్డను ఆక్రమించి వాణిజ్య సముదాయాన్ని నిర్మించిన విషయమై రేపటి ఉదయం దినపత్రిక వరుసగా కథనాలను ప్రచురించింది. దీంతో నిర్మాణానికి చెందిన వ్యక్తులమంటూ ఓ మహిళ, మరో నలుగురు వ్యక్తులు అగనంపూడిలోని ఎడిటర్ జి.రామారావు (రాంబాబు) ఇంటికి ఆయన లేని సమయంలో వచ్చి గలాభా సృష్టించారు. కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేశారు. కొంతమంది వ్యక్తులు ఫోనులో బెదిరించే ప్రయత్నం చేశారు. పాత్రికేయ

### బాధితుడికి అండగా ఏపీడబ్ల్యూజేఎఫ్ నిందితులపై కేసు నమోదు

వృత్తిలో భాగంగా కథనాలను రాసినంత మాత్రాన ఇంటికి వెళ్లి బెదిరింపులకు పాల్పడటాన్ని జర్నలిస్టులు తీవ్రంగా పరిగణించారు. ఈ సంఘటన గురించి తెలిసిన వెంటనే ఫెడరేషన్ గాజువాక నియోజకవర్గ కమిటీ వెంటనే స్పందించింది. రాంబాబును కలిసి అండగా ఉంటామని తెలియజేసింది. అంతే కాక ఈ సంఘటనను తీవ్రంగా పరిగణించకుంటే మరికొన్ని సంఘటనలు జరిగే అవకాశం ఉంటుందని భావించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ విశాఖ జిల్లా, గాజువాక యూనిట్ నాయకులు ఆధ్వర్యంలో దువ్వాడ పోలీస్ స్టేషన్లో రామారావు(రాంబాబు) ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదును పరిశీలించిన పోలీసు అధికారులు ఇరు పక్షాలను విచారించి జర్నలిస్టు ఇంటికి వెళ్లి బెదిరించి, దౌర్జన్యానికి పాల్పడటం వాస్తవమని నిర్ధారించారు. దీంతో దౌర్జన్యానికి పాల్పడిన వారిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అధికార పక్షం నాయకుడి అనుచరులమని చెబుతూ జర్నలిస్టు రామారావును ఫోన్ లో బెదిరించిన వారిని కూడా కేసులో చేర్చారు. జర్నలిస్టు ఇంటికెళ్లి దౌర్జన్యం చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఫెడరేషన్ విశాఖ జిల్లా నాయకత్వం పోరాటాన్ని కొనసాగిస్తోంది. బాధిత జర్నలిస్టు రామారావు (రాంబాబు) ఫెడరేషన్ జిల్లా కమిటీలో సహాయ కార్యదర్శిగా ఉన్నారు.



# ప్రజాశక్తి విలేకరిపై దాడి

**స్థానిక తెలుగుదేశం నాయకుని దుర్మార్గం        చంపేస్తానని బెదిరింపు**

ఇటీవలకాలంలో మెల్లమెల్లగా జర్నలిస్టులను బెదిరించడం, దాడి చేయడం కొనసాగుతోంది. ఎమ్మెల్యేలు, వారి పిల్లలు, అనుచరులు, అక్రమ కార్యకలాపాలలో పాలుపంచుకుంటున్నవారు ఇంకొంచెం ముందుకెళ్లి దాడులకు తెగబడుతున్నారు. ఇది అలాంటి సంఘటనే.

పార్వతీపురం జిల్లా మక్కువ మండల ప్రజాశక్తి విలేకరి మల్యాడ రామారావుపై ఆ మండల టిడిపి అధ్యక్షుడు, ఏ.వెంకంపేట గ్రామానికి చెందిన గుల్ల వేణుగోపాల్ నాయుడు దాడి చేసిన ఘటన ఫిబ్రవరి **16**వ తేదీ ఉదయం స్థానిక ఏ - వెంకంపేట నుండి కాశీపట్నం వెళ్లే నూతన రహదారి వద్ద జరిగింది. గుల్ల వేణుగోపాల్ నాయుడిని కలవడానికి అతడి ఇంటికి విలేకరి రామారావు ఉదయం వెళ్లారు. ఇంట్లో ఆయన లేరనీ, కాశీపట్నం రోడ్డు పని వద్ద ఉన్నారని ఇంట్లో వారు చెప్పడంతో అక్కడి నుండి రహదారి పనులు జరుగుతున్న ప్రాంతానికి విలేకరి రామారావు వెళ్ళారు. అక్కడ ఉన్న వేణుగోపాల్ నాయుడుకి నమస్కరించి, అభివృద్ధి జరుగుతున్న విషయంపై ఫోటోలు తీద్దామని విలేకరి ప్రస్తావించగా వెంటనే టిడిపి నేత వేణుగోపాల్ బూతు పురాణం అందుకుని దుర్భాషలాడుతూ ' నీ ఫోటోలతో మాకు పని లేదు.. ఫోటోలు తీస్తే మర్యాదగా ఉండదు ' అంటూ దాడికి పాల్పడ్డాడు. ఇటీవల ప్రజాశక్తి పత్రికలో 'ఎన్నికల కోడ్ అధికారులకు పట్టదా ..?' అనే శీర్షికన మంత్రి సంధ్యారాణి ఫ్లెక్సీలతో ఉన్న ఫోటోతో వార్త వెలువడింది. దీంతో కక్ష పెట్టుకున్న వేణుగోపాల్ నాయుడు ఆగ్రహంతో ఊగిపోయాడు. ఆ విషయాన్ని ప్రస్తావించి వెంటనే ఒక్కసారిగా విలేకరి రామారావు షర్ట్ పట్టుకొని తలపై కొట్టాడు. ఇంకా దాడి చేస్తుండగా అక్కడ ఉన్న వ్యక్తులు అడ్డుకున్నారు. ' నీ అంతు చూస్తాను. నిన్ను ఇక్కడ చంపి పాతి పెడతానంటూ ఆగ్రహంతో విలేకరిపై విరుచుకుపడ్డాడు. తనపై గాని మండలంలోని తన పార్టీ నాయకులు, కార్యకర్తలపై గాని ఎలాంటి వార్తలు రాసినా ' నీ భార్య పిల్లలకు నువ్వు దక్కవు. నిన్ను చంపడం ఖాయం ' అంటూ బెదిరించాడు. దీంతో ఆదివారం మధ్యాహ్నం మక్కువ పోలీసు స్టేషన్ లో వేణుగోపాల్ నాయుడుపై విలేకరి రామారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వేణుగోపాల్ నాయుడు నుండి రక్షణ కల్పించాలని, దాడి చేసిన అతనిపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.










**ప్రజాశక్తి విలేకరి రామారావుపై జరిగిన దాడిని నిరసిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ**

**విజయవాడ, కడప, కర్నూలు జిల్లాల్లో ఆందోళన జరిగిన దృశ్యాలు**

# జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి



జర్నలిస్టులపై దాడులను అరికట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) కాకినాడ జిల్లా ఉపాధ్యక్షుడు బోట్ల.లోవరాజు కోరారు. పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండల ప్రజాశక్తి విలేకరిపై తెలుగు దేశం నేత దాడి నేపథ్యంలో జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరుతూ శంఖవరం తహసీల్దార్ తాతారావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన దాడి వివరాలను తహసీల్దార్‌కు వివరించారు.

ఏపీడబ్ల్యూజేఎఫ్ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షుడు బి.లోవరాజు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం మక్కువ మండల "ప్రజాశక్తి" విలేకరి రామారావుపై ఆ మండల టిడిపి అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు దాడి చేయడమే కాకుండా 'నిన్ను చంపడం ఖాయం" అంటూ బెదిరించడం దారుణమన్నారు. ఇటీవల ప్రజాశక్తి పత్రికలో 'ఎన్నికల కోడ్ అధికారులకు పట్టదా ..?' అనే శీర్షికన మంత్రి సంధ్యారాణి ఫ్లెక్సీలతో ఉన్న ఫోటోతో వార్త వెలువడగా కక్ష్య పెట్టుకున్న వేణుగోపాల్ నాయుడు ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ ఈ దాడికి పాల్పడ్డారన్నారు. విలేకరి రామారావుపై భౌతిక దాడికి తెగబడ్డాడు. షర్ట్ పట్టుకొని తలపై కొట్టాడని, ఇంకా దాడి చేస్తుండగా అక్కడ ఉన్న వ్యక్తులు అడ్డుకున్నారన్నారు. నీ అంతు చూస్తాను. నిన్ను ఇక్కడ చంపి పాతి పెడతానంటూ ఆగ్రహంతో విలేకరిపై విరుచుకుపడడం ఎంత వరకూ సమంజసం అన్నారు. మండల టిడిపి అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు పై అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. మక్కువ మండల విలేఖరికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

మక్కువ మండలం ఏ- వెంకంపేట నుండి కాశీపట్నం వెళ్లే నూతన రహదారి వద్ద వేణుగోపాల్ నాయుడిని కలవడానికి వెళ్లిన విలేకరి రామారావుపై టిడిపి నేత బూతులు తిట్టడమే కాకుండా దాడి చేశారని ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని శంఖవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి కె.హరినాద్ అన్నారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని చెప్పారు. వెంటనే కేసు నమోదు చేసి వేణు గోపాల్ నాయుడుని అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ది శంఖవరం ప్రెస్ క్లబ్ నాయకులు గణేష్, దొరబాబు, రమణ, రవి, రాధాకృష్ణ, కృష్ణ , నాగేశ్వరరావు, రామారావు, తాతాజీ, రామకృష్ణ, హరి గోపాల్, గణపతి, శ్రీనివాసరావు, సూర్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# న్యూస్ టుడే విలేకరిపై జులుం

**ఫోన్ లాక్కున్న కలెక్టర్**

**కేసు పెడతానని బెదిరించిన ఎస్పీ**

ఆక్రమణలపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంయుక్త కమిటీ క్షేత్రస్థాయి పర్యటన వార్త కవరేజ్ కి వెళ్ళిన న్యూస్ టుడే విలేకరి అలీమ్ భాషా పై చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ సిహెచ్ మణికంఠ జులుం ప్రదర్శించారు. ఆక్రమిత భూములు ఉన్న ప్రాంతానికి ఆరు కిలోమీటర్ల దూరంలోనే విలేకరిని పోలీసులు అడ్డుకున్నారు. అక్కడి నుంచి ముందుకు వెళ్లడానికి వీల్లేదని హెచ్చరించారు. అధికారుల వాహన శ్రేణిని ఫోటోలు తీస్తుండగా కలెక్టర్ సుమిత్ కుమార్ వాహనం నుంచి దిగి విలేకరి వద్ద నుంచి ఫోన్ లాగేసుకున్నారు. 'నిన్ను ఇక్కడికి ఎవరు రానిచ్చారు హెల్మెట్ ధరించలేదంటూ నీపై కేసు పెడతా' అంటూ ఎస్పీ మణికంఠ బెదిరించారు. గత ప్రభుత్వ హయాంలో ఈ తరహా దౌర్జన్యాలు అనేకం జరిగాయి. కూటమి ప్రభుత్వంలోనూ కొందరు అధికారులు అదే ధోరణి కొనసాగిస్తుండడం గమనార్హం. ఈనాడు ప్రతినిధి ఈ విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లడంలో అదే రోజు రాత్రి 9:30 గంటల సమయంలో పులిచెర్ల తాసిల్దార్ కార్యాలయం నుంచి ఇద్దరు సిబ్బంది వచ్చి సెల్ ఫోన్ ఆయనకు అప్పగించారు.



# సలీం మృతి మిస్టరీ పై విచారణ జరిపించండి

**పెద్దాపురం డిఎస్పీకి వినతి పత్రం అందించిన కుటుంబ సభ్యులు, జర్నలిస్టులు**

జర్నలిస్ట్ షేక్ సలీం మృతి మిస్టరీ పై పోలీసులు లోతుగా విచారణ చేసి తగిన న్యాయం చేయాలని కోరుతూ సలీం కుటుంబ సభ్యులు జర్నలిస్టు సంఘ నేతలు పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజుకు ఫిర్యాదు చేశారు. జనవరి 9వ తేదీన సామర్లకోట భీమేశ్వర స్వామి బ్రిడ్జి కాలువలో పడిపోయిన సలీం మృతదేహం 29వ తేదీన పాత బొంబాయి చెరువు కాలువలో మృతదేహం లభ్యం కావడం, 20 రోజులు పాటు ఆ మృతదేహం కాలువలో ఉన్నప్పటికీ కుళ్ళిపోకపోవడం, కిలోమీటర్ మేర లాకులు దాటి మృతదేహం లబ్బింగ్ కావడం వంటి అంశాలతో పాటు సలీం కాలువలో దూకేసారని చెబుతున్న ప్రత్యక్ష సాక్షి ఓ మహిళ తోపాటు మరికొందరు సలీం మృతికి కారకులు కావడం ఆయన ఆస్తిని కాల్ చేయడం వంటి అంశాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని, ఆర్టికల్ 370 రోజులు పాటు సలీం మృతదేహం గాలించకుండా పోలీసులు తాత్సారం చేయడం వంటి అంశాలను డీఎస్పీ దృష్టికి కుటుంబ సభ్యులు జర్నలిస్టులు స్థానికులు తీసుకువచ్చారు కాబట్టి సలీం మృతిపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయడంతో పాటు సలీం కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని, ఈ కేసును క్రిమినల్ కేసుగా పరిగణించి విచారించాలని కోరారు.

---

# జర్నలిస్టుల సంక్షేమం ఏపీడబ్ల్యూజేఎఫ్ ధ్యేయం

జర్నలిస్టు సంక్షేమ ధ్యేయంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భవించిందని రాష్ట్ర నాయకులు కె. జయరాజ్ పేర్కొన్నారు. చిత్తూరులోని ఫెడరేషన్ కార్యాలయంలో జనవరి 25న ఏపీడబ్ల్యూజేఎఫ్ చిత్తూరు నియోజకవర్గ కార్యవర్గాన్ని జిల్లా ఎన్నికల అధికారి చల్లా జయ చంద్ర ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆలకుంట కేశవులు సిటీ కేబుల్, కార్యదర్శిగా కే బాలసుబ్రమణ్యం ప్రజాశక్తి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సత్యం ప్రసాద్ సుమన్ టీవీ, ఉపాధ్యక్షులుగా సురేంద్ర రెడ్డి ప్రజాశక్తి, బి మురళీకృష్ణ సెవెన్ హిల్స్ టీవీ, తులసి రామ్ రెడ్డి మనం దినపత్రిక, సంయుక్త కార్యదర్శులుగా ఉమాశంకర్ సూర్య దినపత్రిక, కుభేంద్రన్ దినకరన్, ఉదయ్ కుమార్ సీకేఎన్, కార్యనిర్వాహక కార్యదర్శిగా విజయ్ కుమార్ ఆంధ్రప్రభ, కోశాధికారిగా ఎం నాగరాజు విన్ టీవీ, ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. నూతన కమిటీకి నియోజకవర్గంగా వచ్చిన జర్నలిస్టులు శుభాభినందనలు తెలిపారు.



# సురక్షిత వాతావరణంలో బాధ్యతాయుతంగా పని

కె.మంజరి

ఈశాన్య భారతదేశంపై మరింత బాధ్యతాయుతమైన, సున్నితమైన నివేదికలు, స్వతంత్ర జర్నలిస్టులు తమ పనిని నిర్వహించడానికి మరింత సురక్షితమైన వాతావరణం కోసం పిలుపునిస్తూ, నెట్‌వర్క్ ఆఫ్ ఉమెన్ ఇన్ మీడియా, ఇండియా (ఎన్‌డబ్ల్యుఎంఐ) తన 19వ జాతీయ సమావేశాన్ని ఫిబ్రవరి 2, 2025న గౌహతిలో ముగించింది.

మూడు రోజుల జాతీయ సమావేశానికి దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాల నుండి 180 మందికి పైగా మహిళా మీడియా నిపుణులు జనవరి 31న గౌహతిలో సమావేశమయ్యారు. సాయుధ సంఘర్షణ చరిత్ర కలిగిన భాషాపరంగా, భౌగోళికంగా సాంస్కృతికంగా వైవిధ్యభరితమైన ప్రాంతమైన ఈశాన్యాన్ని కవర్ చేయడంలో సంక్లిష్టతలపై ప్రత్యేక దృష్టి సారించి, పాల్గొనేవారు అనేక ముఖ్యమైన అంశాలపై చర్చల్లో పాల్గొన్నారు.

ఈ ప్రాంతంలోని సంఘర్షణల బహుళ-స్థాయి స్వభావాన్ని పరిశీలించడం చాలా అవసరమని పాల్గొన్నవారు గమనించారు, అయితే ఈ ప్రాంతంలోని ఇతర సమకాలీన వాస్తవాలను, దాని విభిన్న సమాజాల నిర్దిష్ట ఆందోళనలను సంగ్రహించడానికి ఈశాన్య ప్రాంతం నుండి నివేదించడం సంఘర్షణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం కంటే ముందుకు సాగాలి. ఈశాన్య ప్రాంతం స్థానిక గతిశీలతను, అలాగే ప్రత్యేకమైన, విభిన్నమైన భౌగోళికాలు, చరిత్రలు, సంస్కృతులను పరిగణనలోకి తీసుకునే సున్నితమైన, న్యాయమైన, సూక్ష్మమైన నివేదికను ఎన్‌డబ్ల్యుఎంఐ కోరింది.

బాల్య వివాహాలను నిర్మూలించడానికి వ్యూహాలను హైలైట్ చేయడంలో మీడియా కీలక పాత్ర, ఇతర అంశాలతో పాటు సమావేశంలో చర్చించబడింది. ఈ సంభాషణలో సమస్యకు సంబంధించిన ప్రస్తుత చట్టాలలో అంతరాలు, అసమానతలు, అలాగే సమస్య కొనసాగడానికి దోహదపడే అంతర్లీన సామాజిక-ఆర్థిక, సాంస్కృతిక అంశాలు, అస్సాంలోని సందర్భంపై ప్రత్యేక దృష్టి సారించి గుర్తించబడ్డాయి. ఈ దృగ్విషయానికి దేశ ప్రతిస్పందనను పర్యవేక్షించడంలో, నిర్దిష్ట వర్గాలను లక్ష్యంగా

## ఎన్‌డబ్ల్యుఎంఐ పిలుపు

చేసుకోవడం ద్వారా తదుపరి రాజకీయ అజెండాలకు “అణచివేత” దుర్వినియోగాన్ని ట్రాక్ చేయడంలో మీడియా కీలక పాత్రను ఎన్‌డబ్ల్యుఎంఐ నొక్కి చెప్పింది.


సమావేశంలో భాగంగా నిర్వహించిన బహిరంగ కార్యక్రమంలో, ప్రముఖ వక్తలు ఘర్షణల ప్రభావంతో పాటు వాతావరణ మార్పు మహిళలపై చూపే ప్రభావాన్ని పరిశీలించారు. మీడియా ఈ తీవ్రమైన ఆందోళనలపై ప్రజల దృష్టిని ఆకర్షించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

పెద్ద ఆనకట్టలు, స్థానభ్రంశం, వరదల సమయంలో తల్లి, శిశు ఆరోగ్య సంరక్షణకు ప్రాప్యత, జీవవైవిధ్య హాట్‌స్పాట్‌గా ఈశాన్య ప్రత్యేక హోదా వంటి కీలకమైన పర్యావరణ సమస్యలపై స్థిరమైన నివేదిక ప్రాముఖ్యతను ప్యానెల్ నొక్కి చెప్పింది. కొనసాగుతున్న వాతావరణ సంక్షోభానికి తగిన శ్రద్ధను నిర్ధారించడంలో ఈ అంశాలపై క్రమం తప్పకుండా కవరేజ్ కీలకమని వారు గుర్తించారు. హర్గిలా పరిరక్షణ కథనం ద్వారా మహిళల నేతృత్వంలోని సమాజ పరిరక్షణ ప్రయత్నాల పాత్రను ప్రత్యేక రూపంలో ప్రదర్శించారు.

సామూహిక స్థానభ్రంశం, విస్తృతమైన బాధతో పాటు, మణిపూర్‌లో కొనసాగుతున్న జాతి సంఘర్షణపై ఎన్‌డబ్ల్యుఎంఐ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సున్నితమైన, వాస్తవ నివేదికల ద్వారా ఉద్రిక్తతలను తగ్గించడంలో మీడియా కీలక పాత్రను నెట్‌వర్క్ నొక్కి చెప్పింది, ఇది వివిధ వర్గాల మధ్య మరింతగా పెరుగుతున్న అంతరాలను నివారిస్తుంది. జాతీయ, ప్రజా సంస్థలను ప్రజలకు జవాబుదారీగా ఉంచడంతో పాటు, శాంతి, హేతువు స్వరాలకు వార్తా మాధ్యమం, సమయం, స్థలాన్ని అందించాలని పాల్గొనేవారు అంగీకరించారు.

స్వతంత్ర జర్నలిస్టులకు సురక్షితమైన, భద్రమైన పని వాతావరణం కోసం ఈ నెట్‌వర్క్ పిలుపునిచ్చింది, వివిధ సవాళ్లను అధిగమించడంలో వారికి సహాయపడే సహాయక వ్యవస్థలను సృష్టించడం, కొనసాగించడం అవసరం అని నొక్కి చెప్పింది. మహిళా జర్నలిస్టులు – ముఖ్యంగా ఫ్రీలాన్సర్లు – తమ పనిని చేయడానికి ఆటంకం కలిగించే సమస్యలను, ప్రెస్ అక్రిడిటేషన్ నిరాకరణ, నిఘా సంస్థలు, పోలీసులు, దేశంలోని ఇతర విభాగాల వేధింపులను సమిష్టి చర్య ద్వారా పరిష్కరించాలని ఎన్‌డబ్ల్యుఎంఐ పేర్కొంది.

# బ్రూనో : సత్యాన్వేషణలో సజీవ స్ఫూర్తి



**చెరుకూరి సత్యనారాయణ**

**భూ**మి చుట్టూ సూర్యుడు తిరుగుతున్నాడా? భూమే సూర్యుని చుట్టూ తిరుగుతున్నదా? భూమి గుండ్రంగా ఉందా? లేక బల్లపరుపుగా ఉందా? అన్న ప్రశ్నలకు సమాధానం అనాదిగా మతం చెప్పిందే వేదంగా సాగింది. భూమి గుండ్రంగా ఉందని, భూమే సూర్యుని చుట్టూ తిరుగుతుందని 1473–1543 మధ్యకాలంలో జీవించిన కొపర్నికస్ గుర్తించి, బైబిల్ చెప్పే విషయాలు కట్టుకథలని తేల్చాడు. దీనికి అనేక శతాబ్దాల ముందే తమకున్న అరకొర పరికరాల సాయంతో కొందరు గ్రీకు శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని గుర్తించారు. ఆ తర్వాత ఫిలోలేస్, అరిస్టార్కస్‌లు కూడా ఈ సిద్ధాంతాన్ని నమ్మి, ప్రవచించినా.. మతాచార్యుల కోపానికి జడిసి, తామే తప్పుడు సిద్ధాంతాలు చేసినట్టు లెంపలేసుకోవాల్సి వచ్చింది.

ఇలా లెంపలేసుకోకపోయినా తన ఖగోళ సిద్ధాంతాన్ని ప్రచురించే ధైర్యం కొపర్నికస్ కూడా చేయలేదు. తన సిద్ధాంతసారాన్ని లిఖితప్రతి రూపంలో 1514లో ఆయన బయటపెట్టాడు. "తగు నిరూపణలతో నీ సిద్ధాంతాల్ని మా వద్ద నిరూపించమ"ని పోప్ అవకాశం ఇచ్చినా, కొపర్నికస్ ధైర్యం చేయలేదు. చివరకు అతడు మరణశయ్యపై ఉండగా ఆ గ్రంథం ప్రచురితమయింది. అయితే ఆయన మరణానంతరం అది పోప్‌చే నిషేధానికి గురయింది. తర్వాత కొపర్నికస్ సిద్ధాంతాల్ని బలపరిచిన వారిని కూడా బంధించి, వేధించారు. కొందర్ని వధించారు. కొపర్నికస్ సిద్ధాంతాల్ని సమర్థించిన వారిలో ఇటలీకి చెందిన జోర్డానో బ్రూనో (1518–1600) ముఖ్యుడు. ఈ కారణంగానే ఆయన్ను అనేక సంవత్సరాలు వేధించి, చివరకు వధించారు.

బ్రూనో మతాధికారిగా జీవితం ప్రారంభించినా, ఎక్కువ కాలం అందులో ఇమడలేకపోయాడు. అతను మంచి కవి, తత్వవేత్త, మహోపన్యాసకుడు, స్వాతంత్ర్యప్రియుడు. బైబిల్‌ని పుక్కిట పురాణంగా కొట్టివేసినందుకు, కొపర్నికస్ సిద్ధాంతాన్ని బలపరిచినందుకు ఆయన్ని అరెస్టు చేయటానికి ప్రయత్నించగా, తప్పించుకొని ఎన్నో నగరాలు, దేశాలు తిరిగాడు. చివరకు ఒక కపట మిత్రుణ్ణి నమ్మి తిరిగి ఇటలీకి వెళ్లాడు. వెనిస్‌లో బ్రూనోను అరెస్టుచేసి రోమ్‌కు తీసుకువెళ్ళి అక్కడ విచారణ తంతు జరిపి సజీవదహనం శిక్ష విధించారు. మత విశ్వాసాల్ని ధిక్కరించిన పాపి రక్తం కూడా భూమిపై పడకూడదనే భావనతో సజీవదహనం శిక్ష విధించారు.

మత విశ్వాసాల్ని వ్యతిరేకించిన రోజర్ బేకన్, పెత్రోపొంపొనాట్స్ (1462–1515) మతాచార్యులకు భయపడి వెనక్కు తగ్గినా, వారిని మతాచార్యులు కనికరించకుండా నిర్బంధించి, వారి చావుకు కారకులయ్యారు. ఫ్రాన్సుకు చెందిన బుఫాన్ అనే శాస్త్రజ్ఞుడు వృక్ష, జంతు, ప్రకృతి శాస్త్రాల్లో కొన్ని శాస్త్రీయ సత్యాలు కనుగొన్నా, చివరకు నేను చెప్పినవి తప్పు, నా తప్పిదాన్ని మన్నించమని లిఖితపూర్వకంగా పత్రం రాసి, మతాచార్యుల ఆగ్రహం నుంచి తప్పించుకున్నాడు. చివరకు గెలీలియో కూడా మతాచార్యుల ముందు తలవంచాడు. అయితే తాను చెప్పింది నిజమని కడ వరకూ నిల్చినవాడు సోక్రటీస్. ఈయనతో పోల్చదగినవాడు మానవ చరిత్రలో మరో శాస్త్రజ్ఞుడు లేడని ఎక్కువమంది విశ్వాసం.

ఆరు సంవత్సరాల సుదీర్ఘకాలం విచారణ జరగటంతో బ్రూనో కూడా కొంత మెతకతనం ప్రదర్శించాడని నార్ల వెంకటేశ్వరరావు తన జాబాలి నాటిక ముందుమాటలో పేర్కొన్నారు. కాని "మరణ దండన పొందిన నాకంటే దాన్ని నాకు విధించిన మీరే ఎక్కువ గజగజలాడుతున్నారని" ధీరోదాత్తంగా పలికాడు బ్రూనో. విచారణ అనంతరం ''నేను బలవర్మణం పొందవచ్చు. అయితే అనేకమంది జీవితాల కంటే నా మరణం ఉత్తమమైనది కాగలదు" అన్న బ్రూనో మాటలు విచారణ సమయంలో రికార్డు చేయబడ్డాయి. వీటిని బట్టి బ్రూనో వీరోచితంగానే మరణాన్ని స్వీకరించాడని, ఎవరి ముందూ తలవంచక తన విశ్వాసంపై నిలబడ్డాడని అర్థమవుతుంది. కనుకనే బ్రూనో సజీవదహనం పొందిన రోజుని (ఫిబ్రవరి 17) సత్యాన్వేషణ దినంగా ప్రకటించారు. చనిపోయే నాటికి బ్రూనో వయస్సు 52 సంవత్సరాలు. ఆయన చనిపోయిన 30 సంవత్సరాల తర్వాత అది తప్పిదంగా గుర్తించి, సజీవదహనం గావించిన స్థలంలో ఒక స్థూపాన్ని నిర్మించి, ఆయన్ను అమరజీవిగా ప్రకటించారు. **(ఆంధ్రజ్యోతి సౌజన్యంతో)**

# వికటన్ వెబ్‌సైట్ బ్లాక్



## మోడీ-ట్రంప్‌పై కార్టూన్ ప్రభావం బీజేపీ ఫిర్యాదుతో కేంద్రం నిర్ణయం

తమిళ మీడియా గ్రూపు వికటన్‌కు చెందిన వెబ్‌సైట్ బ్లాక్ అయింది. కొన్ని రోజుల కిందట తన డిజిటల్ మ్యాగజైన్‌లో భారత ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌లకు సంబంధించి వికటన్ మీడియా ఒక కార్టూన్‌ను ప్రదర్శించటమే దీనికి కారణంగా తెలుస్తున్నది. ఈ వ్యంగ్య కార్టూన్‌ను సీరియస్‌గా తీసుకున్న తమిళనాడు బీజేపీ విభాగం.. కేంద్రానికి ఫిర్యాదు చేసినట్టు సమాచారం. ఫిర్యాదు చేసిన కొన్ని గంటల తర్వాత వికటన్ వెబ్‌సైట్ అందుబాటులోకి రాలేదు. వెబ్‌సైట్ అందుబాటులో లేదన్న విషయాన్ని చాలా మంది యూజర్లు తమకు చెప్పినట్టు వికటన్ తెలిపింది. ఇటీవల ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించిన విషయం విదితమే. మరోపక్క, అమెరికాలో ఉన్న భారతీయులను అక్రమ వలసదారుల పేరిట చేతులు, కాళ్లకు సంకెళు వేసి అమెరికా యంత్రాంగం అమానుషంగా ప్రవర్తించటం, భారత్‌పై ట్రంప్ సుంకాల హెచ్చరికల నేపథ్యంలో తీవ్ర చర్చ నడిచింది. ఈ నేపథ్యంలో వికటన్ ఒక వ్యంగ్య కార్టూన్‌ను పబ్లిష్ చేసింది. ఇందులో ప్రధాని మోడీ చేతికి సంకెళ్లతో ట్రంప్ పక్కన కూర్చుంటారు. అయితే, ఈ కార్టూన్‌ను తమిళనాడు బీజేపీ యూనిట్ తీవ్రంగా ఆక్షేపించింది.


తమ వెబ్‌సైట్ బ్లాక్‌కు సంబంధించి కేంద్రం నుంచి తమకు ఎలాంటి సమాచారమూ అందలేదని సదరు మీడియా గ్రూపు వెల్లడించింది. తమ వెబ్‌సైట్‌ను చేరుకోలేకపోతున్నామంటూ పలువురు ఎక్స్ యూజర్లు తమకు తెలిపినట్టు వివరించింది. ”కేంద్రం వికటన్ వెబ్‌సైట్‌ను బ్లాక్ చేసిందని పలు కథనాలు వచ్చాయి. వివిధ ప్రదేశాల నుంచి అనేక మంది వినియోగదారులు వికటన్ వెబ్‌సైట్‌ను చేరుకోలేకపోతున్నామని తెలిపారు. ఇప్పటి వరకైతే వికటన్ వెబ్‌సైట్‌ను బ్లాక్ చేయటానికి సంబంధించి కేంద్రం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా లేదు” అని ఒక అధికారి ప్రకటనలో వికటన్ వివరించింది. ”ఈ కార్టూన్‌ను బీజేపీ మద్దతుదారులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విమర్శించారు. వికటన్‌పై కేంద్రానికి అన్నామలై(తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు) ఫిర్యాదు చేసినట్టు సమాచారం. దాదాపు ఒక శతాబ్ద కాలంగా, భావప్రకటనా స్వేచ్ఛకు వికటన్ మద్దతుగా నిలుస్తోంది. మేము ఎల్లప్పుడూ వాక్‌స్వాతంత్ర్యాన్ని కాపాడాలనే సూత్రంతో పని చేస్తున్నాం. దానిని అలాగే కొనసాగిస్తాం.

మా వెబ్‌సైట్ బ్లాక్ కావటానికి గల కారణాలను తెలుసుకోవటానికి మేము ఇంకా ప్రయత్నిస్తున్నాం. ఈ విషయాన్ని మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లే ప్రక్రియలో ఉన్నాం” అని వికటన్ వివరించింది. వికటన్ వెబ్‌సైట్‌ను బ్లాక్ చేయటం తమిళనాడు మీడియాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బీజేపీ చేసిన ఫిర్యాదుతోనే వెబ్‌సైట్ బ్లాక్ అయిందని అంతా భావిస్తున్నారు.

**సీఎం స్టాలిన్ ఖండన**

ఈ విషయంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ స్పందించారు. వికటన్ వెబ్‌సైట్‌ను బ్లాక్ చేయటాన్ని ఆయన ఖండించారు. ”అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నందుకు మీడియాను బ్లాక్ చేయటం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ఇది బీజేపీ ఫాసిస్ట్ స్వభావానికి ఒక ఉదాహరణ. బ్లాక్ అయిన వెబ్‌సైట్‌కు తక్షణమే యాక్సెస్ ఇవ్వాలి. వికటన్ జర్నలిజం రంగంలో దాదాపు శతాబ్ద కాలంగా కొనసాగుతోంది” అని స్టాలిన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

**Socrates was on 15.2.399 BC sentenced to death by Athens city for corrupting the minds of the youth and for impiety.**



Socrates, born in Alopeke district, Athens, Greece, was influential philosopher in Athens in 5th Century BC. He is famous for his dialectic 'Socratic Method' of inquiry in which a series of questions is asked to establish a person's beliefs or knowledge. On 15.2.399 BC he was convicted in Athens of corrupting the minds of the youth and of impiety (non belief in God) and sentenced to death by hemlock poisoning. He refused to accept the offer to escape by respecting the wishes of the state. Socrates willingly drank the hemlock poison. Controversial in his time Socrates had a profound effect on philosophy in the ancient world and beyond. Today he is regarded as the Father of Western Philosophy.

---



**Astrid Lindgren Swedish children book author, children's rights and animal welfare campaigner died on 28.1.2002.**

Astrid Lindgren wrote 30 children's books, which are translated into 100 languages. As teen ager Lindgren worked at a local newspaper. In Stockholm worked as a journalist and secretary. In 1976 she wrote a satirical story criticising the Swedish Govt's high tax policies. With this Social Democrats lost power after 44 years. She campaigned for children's rights and animal welfare. Led to the world's first law against corporal punishment of children in 1979 and a new animal welfare law, Lex Lindgren in 1988. She received numerous awards. By 2010, 16.7 crore copies of her books were sold. In 2017 she was the world's 18th most translated author. Born in Vimmerby, Sweden. Died on 28.1.2002 at 94.

---

**Union Govt's Head criticised freebies to the citizens. BJP won in MP, M- Rashtra etc by freebies' ads to women.**




PM Modi auctioned freebies for votes in 2016 Bihar state election. Recently he and his cabinet heckled freebies. Neglecting SC's advice PM opportunistically announced many freebies in later states' elections. The election promises are not kept up. Now in Delhi State election, BJP competed with AAP in announcing freebies. Kept their number and quantity open till election. Polution, bad roads, traffic snarls, street lights, slums in Delhi and poverty, unemployment, suicides by students and farmers, people's health, women's safety, Minimum Support Prices to farmers, high cost of living, inflation, religious lynching, rupee devaluation in the country are neglected because they don't yield votes.

**In St Petersburg, Russia, workers led by Father Gapon marched to Winter Palace with a petition to Tsar. Troops fired on protesters. This was Bloody Sunday on 22.1.1905.**



By 1905 Russian autocracy was declined. Strikes, unrest and mutiny sprang Russia where people were told that the Tsar a saintly father figure, inviolable, all powerful and divinely appointed. Demonstrations in St Petersburg on 22.1.1905 helped shatter this illusion. The protesters were pro-Tsar, carried pictures and banners of Tsar Nicholas II. They wished to present a petition to him. Soldiers killed 240 people. This event, Bloody Sunday, sparked revolution and turned against the autocracy. The revolution succeeded partially. The October manifesto and the 1906 constitution established a State Duma and multiparty system. Tsar maintained great power.

---



**French far right politician Marine Le Pen became leader of the National Front Party (National Rally) on 16.1.2011.**

Marine Le Pen is prominent in the French far right political movement. She advocated for nationalist and protectionist policies, stricter immigration controls, opposed globalisation. Le Pen is from a political family. Joined the National Front in 1986 at 18. She was as a criminal lawyer from 1992 to 1998 till elected as regional councillor. On 16.1.2011 became President of the National Front, taking over from her father, Jean Marie Le Pen, who founded the party. She distanced the party from its extremist past. Renamed it as the National Rally Party in 2018. She contested for French Presidency for 3 times. Lost to Emmanuel Macron. She was elected as a member of the National Assembly in 2017 and leader of the National Rally in parliament. She is recognised by Time magazine naming her one of the world's most influential people in 2011 and 2015. Pen was born on 5.8.1968 in Neuilly sur Seine, Hauts de Seine, France.

---

**Diana, Princess of Wales, on 15.1.1997, called for an international ban on landmines, angering ministers in UK.**



Diana Frances Spencer was born into British landed gentry on 1.7.1961 in Sandringham village, Norfolk county, England. She was the wife of Charles III, then Prince of Wales, from 1981 until their divorce in 1996. Their relationship and eventual break up drew enormous media scrutiny around the world. She was the mother Princes William and Harry. Her activism and glamour earned her international popularity. She was a supporter of many charitable causes, notably landmine clearance, AIDS, elderly, cancer, mental illness and Great Ormond Street Children's Hospital. On 31.8.1997 she died, at 36, in a car crash in Paris. Global mourning was extensive. 200 crore people attended her funeral on 6.9.1997



# జర్నలిస్టుల హక్కుల రక్షణకు ఐక్య పోరాటం

జర్నలిస్టుల హక్కుల కోసం, వారికి ఏ సమస్య వచ్చినా, ఐక్యంగా ముందుకు వెళ్దామని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి రేపటి రామాంజనేయులు పిలుపునిచ్చారు. ధర్మవరం పట్టణంలోని ఎన్జీవో హోంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి రేపటి రామాంజనేయులు, శ్రీ సత్యసాయి జిల్లా ప్రజాశక్తి బ్యూరో శ్రీనివాసులు హాజరయ్యారు. ముందుగా ఇటీవల మరణించిన తొలి తరం మీడియా జర్నలిస్టు జెమినీ ప్రసాద్ ని గుర్తు చేసుకుంటూ ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం కాసేపు మౌనం పాటించారు. ఈ సందర్భంగా రేపటి రామాంజనేయులు మాట్లాడుతూ గతంలో జర్నలిస్టులు ఎలా ఉండేవారు.. ప్రస్తుతం ఎలా ఉన్నారన్నది విశదీకరించారు. తొలి తరం మీడియా జర్నలిస్టు ప్రసాద్ సేవలను ఆయన కొనియాడారు జిల్లాలో కరవు పరిస్థితులు, అప్పట్లో ప్రజలు ఎదుర్కొంటున్న విధానాల మీద ఆయన కలం ద్వారా ఏ విధంగా పోరాడారన్నది వివరించారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర

## ఫెడరేషన్ ధర్మవరం నూతన కమిటీ ఎన్నిక

ఎంతో కీలకమైనప్పటికీ జర్నలిస్టులకు మాత్రం కనీస హక్కులు దక్కడం లేదన్నారు మీడియా యాజమాన్యాల విధానాలు అలాగే అవగాహన లేకుండా కొందరు వివరిస్తున్న తీరు గురించి ఆయన ప్రస్తావించారు. జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు కదలాలని వారి హక్కుల కోసం పోరాడేందుకు ఏపీడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కమిటీ సభ్యుల వివరాలను రేపటి రామాంజనేయులు వివరించారు.

ధర్మవరం డివిజన్ అధ్యక్షులుగా మురళి గౌడ్, గౌరవాధ్యక్షులుగా శ్రీశైలం భాస్కర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా గద్దపార నాగరాజు, రాజా, నాగార్జున, కార్యదర్శిగా వతకమూరి నాగభూషణ, సహయ కార్యదర్శులుగా సాయి ప్రభు, రామాంజనేయులు, దేవేంద్ర చౌదరి, అబ్దుల్లా

కోశాధికారిగా భీమినేని వెంకటేశ్వర చౌదరి, ప్రచార కార్యదర్శిగా జ్వాల ప్రసాద్ రెడ్డి కార్యవర్గ సభ్యులుగా ఆంజనేయులు, మంజు, మల్లికారున, బాబయ్య, శివానాయక్, నరేశ్ ఎంపికయ్యారు. అలాగే టౌన్ కమిటీ సభ్యులను కూడా ఎన్నుకున్నారు..



**నంద్యాల జిల్లా సంజామల మండల కేంద్రంలో ఫెడరేషన్ కమిటీని జిల్లా కన్వీనర్ మద్దయ్య ఏర్పాటు చేశారు.**

# సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్, ఏపి స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్‌లు పనిచేస్తున్నాయని జాతీయ జర్నలిస్టుల సంఘం (ఎన్ ఏ జె) కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. విశాఖ కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఏపి ఎన్ జి వో హోమ్ లో జనవరి 20,21 తేదీలలో వర్కింగ్ జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి గంట్ల శ్రీనుబాబు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు, అక్రిడేషన్లు సదుపాయం కల్పించాలని అలాగే ప్రమాధ భీమా పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని కూటమి నాయకులకు దశల వారీగా తమ రాష్ట్ర, జాతీయ యూనియన్లు వినతిపత్రాలు అందజేశాయన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్‌లకు ఆయా అంశాలకు సంబంధించి తాను కూడా వినతిపత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఆయా సమస్యలను కూటమి ప్రభుత్వం త్వరలో పరిష్కరిస్తుందని ఎదురు చూస్తున్నా మన్నారు. విశాఖ అర్బన్ యూనిట్ అధ్యక్షులు పి.నారాయణ్, కార్యదర్శి జి.శ్రీనివాసరావులు మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం నియమించిన అన్ని కమిటీల్లోనూ ప్రభుత్వం పాత్రికేయులకు ప్రాతినిద్యం కల్పించాలన్నారు. అలాగే ఉమ్మడి విశాఖలో గత ఏడాది తమ యూనియన్ లలో సుమారు 800 మంది జర్నలిస్ట్ లు సభ్యులుగా చేరినట్లు చెప్పారు. ఈ సారికూడా తొలుత విశాఖ అర్బన్ యూనిట్ ద్వారా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించామని , త్వరలోనే అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభ మవుతుందన్నారు. నిరంతరం జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు పాటుపడు తున్నామన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం పది రోజుల పాటు కొనసాగుతుందన్నారు. కావున వర్కింగ్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వీరు కోరారు. ప్రతియేటా చేపడుతున్న విధంగానే ఈ యేడాది కూడా సభ్యత్వ నమోదు, రెన్యువల్ కార్యక్రమాలను చేపట్టి విజయవంతం చేస్తున్నట్టు నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపి బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ నగర అధ్యక్ష, కార్యదర్శి ఇరోతి ఈశ్వరరావు, కె.మధన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జగన్ మోహన్, కె.శ్రీనివాసరావుతో ఉపాధ్యక్షులు వై. రామకృష్ణ,టి.కృష్ణమూర్తినాయుడు ఇతర కార్యవర్గ సభ్యులు కె వి శర్మ, రవి శంకర్, చక్రి,, ఎంవీ రాజశేఖర్,బి ఏ నాయుడు,కె. సత్య నారాయణ,బొబ్బర ప్రసాద్,వై..రాజ శేఖర్, శ్రీ లత, కిషోర్, జగన్నాధం తదితరులంతా పాల్గొన్నారు.



# విశాఖపట్నంలో కొనసాగిన సభ్యత్వ పునరుద్ధరణ

విశాఖపట్నం నగరంలో ఫెడరేషన్ సభ్యత్వ కార్యక్రమం ప్రతియేడు జరిగినట్టుగానే ఈ యేడాది కూడా కొత్త సభ్యులను చేర్చడం, పాత సభ్యత్వాల పునరుద్ధరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సభ్యులకు కార్డుల పంపిణీ చేశారు. యేడాది పాటు కొనసాగే సభ్యత్వం గురించి సభ్యులకు అవగాహన కల్పించేందుకు వీలుగా కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని ఎన్‌జివో హోంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శీనుబాబు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.నారాయణ్, జి.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ఏపీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం





వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఉద్యమాలు నిర్వహిస్తుందని రాష్ట్ర నాయకులు కవరకుంట్ల జయరాజ్ జిల్లా ఎన్నికల అధికారి చల్లా జయచంద్ర, జిల్లా నాయకులు బాలసుబ్రమణ్యం తెలిపారు. కార్వేటినగరం మండల కేంద్రంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఏపీడబ్ల్యూజేఎఫ్ సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరులో ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమ నిధికి నిధులు కేటాయించాలని అక్రిడేషన్ కార్డు మంజూరులో సరళ తరంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులో పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. తమిళనాడు ప్రభుత్వం అమలు చేసిన విధంగా జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యాన్ని ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులపై పెరుగుతున్న దాడుల నేపథ్యంలో ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం అందరూ ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి చల్లా జయచంద్ర నియోజకవర్గ కమిటీకి ఎన్నికలు నిర్వహించారు సభ్యులు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీని రాష్ట్ర నాయకత్వం ప్రత్యేకంగా అభినందించింది.

**ఏపీడబ్ల్యూజేఎఫ్ గంగాధర నెల్లూరు నియోజకవర్గ కమిటీ**

అధ్యక్షులు బి మోహన్ దాస్ మహా న్యూస్ టీవీ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం మునికృష్ణ సుమన్ టీవీ, ఉపాధ్యక్షుడులుగా మోహన్ రెడ్డి ప్రజాశక్తి, శరవణ కుమార్ వార్త, కార్యదర్శిగా దేవరాజులు, ఆంధ్రప్రభ, ఆర్గనైజం కార్యదర్శిగా ఏం సుబ్రహ్మణ్యం సాక్షి టీవీ, సహాయ కార్యదర్శులు మహేంద్ర సూర్య, కే సుధాకర్ ప్రజాశక్తి, కోశాధికారి రూప్ చంద్రారెడ్డి ఆంధ్రప్రభ ఎన్నికయ్యారు.

---

# సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక

రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారంకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్, ఏపి స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్లు రెండో రోజు జనవరి 21న విశాఖ కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఏపీ ఎన్ జి వో హోమ్లో వర్కింగ్ జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు, అక్రిడేషన్ల సదుపాయం కల్పించాలని అలాగే ప్రమాద భీమా పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని కోరారు. ఈ మేరకు ఇప్పటికే కూటమి నాయకులకు రాష్ట్ర, జాతీయ యూనియన్లు వినతిపత్రాలు అందజేశాయన్నారు. విశాఖ అర్బన్ యూనిట్ అధ్యక్షులు వి.నారాయణ్, కార్యదర్శి జి.శ్రీనివాసరావులు మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం నియమించిన అన్ని కమిటీల్లోనూ ప్రభుత్వం పాత్రికేయులకు ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. అలాగే ఉమ్మడి విశాఖలో గత ఏడాది తమ యూనియన్లలో సుమారు 800 మంది జర్నలిస్టులు సభ్యులుగా చేరినట్లు చెప్పారు. ఈ సారికూడా విశాఖ అర్బన్ యూనిట్ ద్వారా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించామని , త్వరలోనే అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. నిరంతరం జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడుతున్నామని చెప్పారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం పదిహేను రోజుల పాటు కొనసాగుతుందన్నారు. కావున వర్కింగ్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి రాజశేఖర్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు గోపీనాథ్ రెడ్డికి ఏపీడబ్ల్యూజేఎఫ్ నివాళి

అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గోపీనాథ్ రెడ్డి కి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్) నివాళి అర్పించింది. ఈ మేరకు ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు ఫిబ్రవరి 15 మధ్యాహ్నం తవణంపల్లి మండలం తొడతర గ్రామంలోని గోపీనాథ్ రెడ్డి స్వగృహానికి వెళ్లి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి అశ్రు నివాళి అర్పించారు. ఆ క్రమంలో గోపీనాథ్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. అనంతరం ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు కవరకుంట్ల జయరాజ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. ప్రకాష్ రెడ్డి, షేక్ సలీం ఆయన పత్రికా రంగానికి చేసిన సేవలను స్లాగించారు. విధి నిర్వహణలో గోపీనాథ్ రెడ్డి ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి, అధికారులకు తెలియజేస్తూ పరిష్కరించడంలో గోపీనాథ్ రెడ్డి పాత్ర ఎనలేనిదని కొనియాడారు. పత్రిక రంగానికి సహచర జర్నలిస్టులకు ఆయన లేనిది తీరనిలోటని పేర్కొన్నారు. అభ్యుదయ భావాలను నింపుకొని నిరంతరం ప్రజా సమస్యలే తన సమస్యగా భావించి పరిష్కరించడంలో గోపీనాథ్ దిట్ట అని ప్రశంసించారు. నేటితరం పాత్రికేయులు గోపీనాథ్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని పేద బడుగు బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక భూమిక వహించాలని సూచించారు. కుటుంబ సభ్యులకు ఏపీడబ్ల్యూజేఎఫ్ ఎల్లవేళలా అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించి భరోసా ఇచ్చారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి పి. కృపానంద రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఎస్ జె. దినేష్ కుమార్, సంయుక్త కార్యదర్శి యాదవేంద్రరెడ్డి, చిత్తూరు నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఏ.కేశవులు, బాలసుబ్రమణ్యం, కోశాధికారి ఎం నాగరాజు, సంయుక్త కార్యదర్శి కుబేంద్రన్, పుంగనూరు నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు సతీష్ కుమార్, ఇనయతుల్లా, కోశాధికారి భాను ప్రకాష్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్( ఏపీ జేబీఏ) జిల్లా ఉపాధ్యక్షులు టి. కృష్ణమూర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సురేష్ మృతి



గన్నవరానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు కుర్మా సురేష్ అనారోగ్యంతో మరణించారు. ఆయన కొంతకాలంగా వైద్యచికిత్స తీసుకుంటున్నారు. ఇటీవలనే ఆస్పత్రి నుంచి డిఛార్జ్ కావడంతో ఇంటికి వచ్చారు. ఆయన ఆకస్మిక మృతి పట్ల గన్నవరంలోని జర్నలిస్టులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కృష్ణా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి, వై.శ్రీనివాస్‌లు తమ సంతాపాన్ని వ్యక్తం చేసి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## FORM IV

(Rule 8)

UNDER THE PRESS AND REGISTRATION OF BOOKS ACT,1867 STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS ABOUT PERIODICAL WORKING JOURNALIST SAMACHAR SRAVANTHI

1. Place of Publication : Hyderabad
2. Periodicity of its Publication : Monthly
3. Printer's Name : G.Anjaneyulu on behalf of Andhra Pradesh Working Journalists' Federation
   (a) Whether a citizen of India : YES
   (b) if a foreigner, the country of origin :

Address : 402, Surabhi Sapphire, olconda 'X' Roads, Musheerabad, Hyderabad - 500 020

4. Publisher's Name : G.Anjaneyulu on behalf of Andhra Pradesh Working Journalists' Federation
   (a) Whether a citizen of India : YES
   (b) if a foreigner, the country of origin :

Address : 402, Surabhi Sapphire, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad - 500 020


5. Editor's Name : G.Anjaneyulu
   Nationality : INDIAN
   (a) Whether a citizen of India : YES
   (b) if a foreigner, the country of origin :

Address : H.No.12-2-831/53,F-201,MIGH59, Venkat Homes, Mehidipatnam, Hyderabad - 500 028

6. Name and Addresses of individuals who own the Newspaper and partners or shareholders holding more than one percent of the total capital: ANDHRA PRADESH WORKING JOURNALISTS' FEDERATION

I, G.Anjaneyulu on behalf of Andhra Pradesh Working Journalsits' Fed eration, here by declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date: 28-02-2025 Sd/- G.Anjaneyulu





**Best wishes to All Ranks of the Army, civil staff, veterans and their families on the occasion of Army Day, 15 Jan.**

On 15.1.1949 Lt Gen Kodandera Madappa Cariappa became Chief of Indian Army succeeding British Gen Sir Francis Robert Roy Butcher. Indian Army is known for its valour, selfless service and dedication safeguarding nation's security and sovereignty. Army resolved to confront the security challenges at the borders and inland, assist civil authorities with humanity in disaster management, in nation building, guard nation's progress and contribute to global peace. Present RSS rulers selfishly using the Army for their electoral and political gains. Casualised the army with Agnipath. Golwalkar wished India to be Hinduised, Hindus to be armied. RSS rulers now saffronised the Indian Army.



# పూతలపట్టు నియోజకవర్గ కార్యవర్గం ఎన్నిక

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పూతలపట్టు నియోజకవర్గం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారి చల్ల జయ చంద్ర తెలిపారు. నియోజకవర్గం స్థాయి సర్వసభ్య సమావేశం కాణిపాకంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ చిత్తూరు జిల్లా కో కన్వీనర్ ఆర్ చంద్ర అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి చల్ల జయ చంద్ర ప్రకటించారు. ఈ మేరకు అధ్యక్షులుగా లక్ష్మీపతి (టీవీ9) వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జె సురేంద్ర (7 హిల్స్ టీవీ), గౌరవ అధ్యక్షులుగా మంజునాథ్ (ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షులుగా చిరంజీవి, (సూర్య), బాల (మనం), జ్యోతినాథ్ (ఆంధ్రప్రభ), కార్యదర్శిగా శంకరన్, (ప్రజాశక్తి) ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రామ్ కుమార్, (టాక్ ఆఫ్ ద టౌన్) జాయింట్ సెక్రటరీలుగా ప్రతాపరెడ్డి, (స్వర్ణ సాగరం), ఎస్ నాగరాజు (మన న్యూస్), కోశాధికారిగా బాలాజీ (ఎన్ ఎస్ టి వి ), ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జయరాజ్, జిల్లా నాయకులు కేశవులు, ప్రకాష్, బాలసుబ్రమణ్యం పలువురు ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.




# నియోజకవర్గ కమిటీల ఏర్పాటు

చిత్తూరు జిల్లాలో ఫెడరేషన్ ఎన్నికలు జరిగి కొత్త కమిటీ ఆవిర్భావం జరిగిన అనంతరం జిల్లాలో ఫెడరేషన్ కార్యకలాపాలు చురుకుగా సాగుతున్నాయి. అన్ని నియోజకవర్గాలలో కమిటీలను ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా సభ్యత్వ నమోదు, సమావేశాల నిర్వహణ సాగుతోంది. జిల్లాలోని జర్నలిస్టులు పెద్దఎత్తున స్పందించి ఫెడరేషన్‌లో చేరేందుకు ముందుకొస్తున్నారు.

# అనారోగ్యంతో ఉన్న జర్నలిస్టుకు ఆర్థికసాయం

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రిపోర్టర్ సాధనాల మునీశ్వరరావు (నాని)ని ఏపీడబ్ల్యూజేఎఫ్ నేతలు కంద్రిగ గూడెంలోని నాని నివాసానికి వెళ్లి పరామర్శించారు. కొంత మొత్తాన్ని ఆర్థిక సాయంగా నానికి అందజేశారు. అనునిత్యం ఒడిదుడుకులతో మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఆరోగ్యంపట్ల జాగ్రత్తగా ఉండాలని నేతలు సూచించారు. నానికి ఆర్థిక సాయం చేసిన జర్నలిస్ట్ లను పేరు పేరునా అభినందించారు. నానికి ఆర్థిక సాయం అందజేసిన వారిలోఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కె. బాలసౌరి, జిల్లా అధ్యక్షులు సయ్యద్ జబీవుల్లా (జబీర్) కార్యదర్శి వైవి. హరీష్, జిల్లా కమిటీ సభ్యులు కె. సోమ శేఖర్, టి. వెంకట్రావు, ఎస్. బుషీరావు, వై. జయ దాస్, పి. మిల్టన్ ప్రతాప్, పి. కళ్యాణ్, దొరబాబులు ఉన్నారు.



# ఫెడరేషన్ చిత్తూరు జిల్లా కమిటీ ఎన్నిక

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్ ) చిత్తూరు జిల్లా కమిటీ ఎన్నికలు జరిగి నూతన కమిటీ ఎన్నికైంది. గౌరవాధ్యక్షులుగా సాటి గంగాధరం ( ఆంధ్రప్రభ బ్యూరో, చిత్తూరు ), అధ్యక్షులుగా బి ప్రకాష్ ( సీకేఎన్ న్యూస్, చిత్తూరు ) ఎన్నికయ్యారు. జనవరి 27న చిత్తూరులోని స్థానిక ఎమ్మెస్సార్ మున్సిపల్ కాంప్లెక్స్‌లో గల ఏపిడబ్ల్యూజేఎఫ్ చిత్తూరు జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ ఎన్నికల నామినేషన్ దాఖలు కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో జిల్లా అధ్యక్ష పదవితో పాటు మిగిలిన అన్ని పదవులకు ఒక్కో నామినేషన్ చొప్పున మాత్రమే దాఖలయ్యాయి. దీంతో జిల్లా అధ్యక్షులుగా బి ప్రకాష్‌తో పాటు, కార్యదర్శిగా షేక్ సలీం ( ఎన్ టివి, పుంగనూరు ), కోశాధికారిగా పి. కృపానందరెడ్డి (నేటి మనదేశమ్ దినపత్రిక, చిత్తూరు), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గిరిశేఖర్ (ఆంధ్రజ్యోతి, పుంగనూరు), ఉపాధ్యక్షులుగా పి. రాజేంద్రనాయుడు (టీవీ 5 చిత్తూరు), ఆర్ చంద్ర ( వార్త, తవణంపల్లి / కాణిపాకం ), ఈ దేవరాజులు (ప్రజాశక్తి, ఎస్ఆర్ పురం), మహమ్మద్ సైపుల్ల (ఆర్ టివి, పుంగనూర ), జగన్నాథరెడ్డి(సికేఎన్ న్యూస్ కుప్పం), జి లక్ష్మీనారాయణ (సుమన్ టీవీ, కుప్పం) ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నరేంద్రబాబు (ప్రజాశక్తి, రామకుప్పం), ప్రచార కార్యదర్శిగా ఎస్జె దినేష్ కుమార్ (కురుక్షేత్రం, చిత్తూరు) ఎన్నికయ్యారు. అదే విధంగా జిల్లా సంయుక్త కార్యదర్శులుగా ఎం శ్రీనివాసులు (ప్రజాశక్తి, పుంగనూరు), కే రామయ్య (వార్త, పుంగనూరు), టీఎస్ విజయ్ (హెచ్ఎం టీవీ, కార్వేటినగరం), యాదవేంద్రరెడ్డి (పిసిఎన్ న్యూస్, చిత్తూరు), గందోడి హరిప్రసాద్ (కురుక్షేత్రం ఎడిటర్, చిత్తూరు), కేజీ నాగరాజు (మనం దినపత్రిక కుప్పం), ఏ జయప్రకాష్ (ప్రైమ్ - 9న్యూస్, జీడి నెల్లూరు), గౌరవ న్యాయ సలహాదారులుగా ప్రకాష్ (సాక్షి, పుంగనూరు), గౌరవ సలహాదారులుగా ముత్యాలు కేసి టీవీ అధినేత ప్రభునాయుడు (పిసిఎన్ న్యూస్ అధినేత చిత్తూరు), బి జగదీష్ (సికేఎన్ న్యూస్ ఎడిటర్, చిత్తూరు), వి కృష్ణ (ఫ్రీ లాన్సర్/ సీనియర్ జర్నలిస్ట్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఎన్నికల పరిశీలకులుగా చంద్రమోహన్, జిల్లా ఎన్నికల అధికారులుగా












సాటి గంగాధరం, చల్లా జయచంద్ర వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ జిల్లా నూతన కార్యవర్గ కమిటీ ప్రతినిధులు తమ రెండేళ్ల పదవి కాలంలో జర్నలిస్టులకు తలెత్తే అన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. అదే విధంగా జిల్లాలో ఏపీడబ్ల్యూజేఎఫ్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఏ రాష్ట్ర నాయకులు కవరకుంట్ల జయరాజ్, సీనియర్ జర్నలిస్టులు కృష్ణ, కేశవులు, కడియాల మహేష్ బాబు, మునిరాజులు, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**ఏపీ జేబీఏ చిత్తూరు జిల్లా కమిటీ ఎన్నిక**



ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఏపీ జేబీఏ చిత్తూరు జిల్లా అధ్యక్షుడిగా చల్లా జయచంద్ర (10 – టీవీ, చిత్తూరు), కార్యదర్శిగా నీరజాక్షులు(టీవీ – 9, గంగాధర నెల్లూరు), ఏపీ జేబీఏ చిత్తూరు జిల్లా సర్వసభ్య సమావేశం జనవరి 27న చిత్తూరులో జరిగింది. రాష్ట్ర నాయకత్వం తరపున జిల్లా ఎన్నికల పరిశీలకులుగా కడప జిల్లాకు చెందిన చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఈ క్రమంలో అధ్యక్షులుగా చల్లా జయచంద్ర, కార్యదర్శిగా నీరజాక్షులుతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం కుమార్ (ఐ – న్యూస్, కుప్పం), ఉపాధ్యక్షులుగా శివశంకర్ రాజు (హెచ్ఎంటీవీ, పుంగనూరు), కృష్ణమూర్తి (సికెఎన్ న్యూస్, చిత్తూరు), సుబ్రహ్మణ్యం (టీవీ 9, కుప్పం), విజయ్ (హెచ్ఎం టివి, జీడి నెల్లూరు), దేవేంద్ర (మహాన్యూస్), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కేశవులు (సిటీ కేబుల్), సహాయ కార్యదర్శులుగా లోకేష్ (టీవీ 5), సుబ్రహ్మణ్యం (సాక్షి టీవీ), మురళీకృష్ణ ( సెవెన్ హిల్స్ టీవీ), రవి ( జీటీవీ), కమలాకర్ రెడ్డి (ఆర్ టివి), మంజునాథ్ (ప్రైమ్ – 9), జావిద్ (బిఆర్ న్యూస్), కోశాధికారిగా అక్రమ్ (ఎన్టీవీ ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో పనిచేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చిత్తూరు జిల్లా శాఖ ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపిబిజెఎ కమిటీలకు ఎన్నికైన సభ్యులు అభినందనలు తెలియజేశారు. జిల్లాలో సంఘ నిర్మాణానికి అవిశ్రాంతంగా కృషి చేస్తామని ఎన్నికైన నాయకులు హామీ ఇచ్చారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు ఎక్కడ సమస్య వచ్చినా అక్కడకు మొత్తం జిల్లా నాయకత్వం కేంద్రీగకరించి పనిచేస్తుందని తెలియజేశారు. సమస్య పరిష్కారమయ్యే వరకు తుదికంటా పోరాటం సాగించి జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.




# జర్నలిస్టు హక్కుల సాధనకు సమరశీల పోరాటాలకు సిద్ధం

రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) పోరాటాలకు సిద్ధంగా ఉందని రాష్ట్ర నాయకుడు కవరకుంట్ల జయరాజు తెలిపారు చిత్తూరు నగరంలోని రెవెన్యూ భవన్‌లో ఫిబ్రవరి 2వ తేదీ చిత్తూరు జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల భద్రత కోసం మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేసి ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే జర్నలిస్టులను వర్కింగ్ జర్నలిస్టులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు జిల్లా రాష్ట్ర స్థాయిలో దాడులు నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు జర్నలిస్టుల ఐక్యత వారి హక్కుల పరిరక్షణ కోసం చిత్తూరులో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చల్లా జయచంద్ర అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా కార్యదర్శి షేక్ సలీం, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ కోశాధికారి అక్రమ్ నిర్వహించారు ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా గౌరవాధ్యక్షుడు సాటి గంగాధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గిరి శేఖర్, కోశాధికారి కృపానంద రెడ్డి, చిత్తూరు జిల్లా నియోజకవర్గ అధ్యక్షుడు ఆలకుంట కేశవులు కార్యదర్శి బాలసుబ్రమణ్యం హాజరయ్యారు ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల జర్నలిస్టుల ప్రతినిధులు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు నియోజకవర్గ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.




## సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యత్వం నమోదుకు స్వచ్ఛందంగా జర్నలిస్టులు ముందుకు రావడం హర్షదాయకమని ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కవరకుంట్ల జయరాజు, మహేష్, పేర్కొన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు ప్రకాష్, ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, కోశాధికారి కృపానంద రెడ్డి, జిల్లా అధ్యక్షులు చల్లా జయచంద్ర తదితరులు పలమనేర్ నియోజకవర్గంలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు చేపట్టారు. వీ.కోటలలో పలువురు ఏపీడబ్ల్యూజేఎఫ్‌లో చేరారు . ఈ కార్యక్రమంలో వి. కోట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వి. రాజేష్, గౌరవ అధ్యక్షులు దొర స్వామి, పుంగనూరు నియోజవర్గ ఏపీడబ్ల్యూజేఆఫ్ కార్యదర్శి హిదాయతుల్లా అప్పా, జిల్లా ఉపాధ్యక్షులు సైపుల్లా, వీకోట మండల ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు బీవీ. తుకారం, సురేంద్రబాబు, బాలకృష్ణ, సుబ్రహ్మణ్యం, సునీల్, మణి, అశోక్, గోపీనాథ్, రోషన్, ఎమ్మెస్ రాజేంద్ర, గిరిబాబు, అన్వర్ భాష, ఆర్. రమేష్ బాబు, సూర్య ప్రకాష్ రెడ్డి, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో . జర్నలిస్టుల సంక్షేమ పథకాలకు తగు ప్రాధాన్యం కల్పించే విధంగా నిధులు కేటాయించాలని ఫెడరేషన్ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఏపీ ఎన్జీవో హెూం లో ఫిబ్రవరి 12న నిర్వహించిన ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముగింపులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు, ఇల్లు కేటాయించే విధంగా బడ్జెట్ లో నిధులు కేటాయించాలన్నారు. కూటమి ప్రభుత్వం గతంలోనే ఇందుకు సంబంధించి హామీలు ఇవ్వడం జరిగిందని,తెలుగుదేశం పార్టీ తమ మేనిఫెస్టోలో కూడా జర్నలిస్టులకు సంబంధించిన అంశాలు పై పొందుపరిచిందన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు వినతులు అందజేశామన్నారు. కాబట్టి జర్నలిస్టుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీను బాబు కోరారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అర్బన్ అధ్యక్షులు వి నారాయణ,కార్యదర్శి జి శ్రీనివాసరావులు మాట్లాడుతూ గత నెల 20 నుంచి నేటి వరకు సుమారు 600 మంది వర్కింగ్ జర్నలిస్టులు తమ యూనియన్‌లో సభ్యత్వాన్ని నమోదు చేయించుకున్నట్లు చెప్పారు. త్వరలోనే అనకాపల్లి, అల్లూరి జిల్లాల పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం కూడా పూర్తి చేయనున్నట్లు వీరు వివరించారు. రాష్ట్ర కార్యవర్గం ద్వారా లేబర్ ఆఫీస్, ఇతర విభాగాలకు యూనియన్ సభ్యులు జాబితా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ధవలేశ్వరం రవికుమార్, బ్రాడ్ కాస్ట్ కార్యదర్శి కె. మదన్, ఉపాధ్యక్షులు పి. నగేష్ బాబు, కార్య వర్గ సభ్యులు బొబ్బర ప్రసాద్,గోపినాథ్ తో పాటు పెద్ద ఎత్తున జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు ప్రియ ప్రభాకర్‌కు పరామర్శ

విశాఖపట్నం మధురవాడ సాగర్ నగర్ ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ప్రియ ప్రభాకర్ రావును ఫెడరేషన్ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పరామర్శించారు. ఇటీవల కొద్ది రోజులు క్రితం తీవ్ర అనారోగ్యానికి గురైన ప్రభాకర్ రావు ను వారి కుటుంబ సభ్యులు వేర్వేరు ఆసుపత్రుల్లో చేర్పించి చికిత్స అందించారు..ప్రస్తుతం మధురవాడలో తన కుమార్తె ఇంటికి చేరుకున్న నేపథ్యంలో ప్రభాకర్‌రావుని గంట్లశ్రీనుబాబు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది. సీనియర్ పాత్రికేయుడిగా ప్రభాకర్ ఎన్నో ఏళ్ళు గా వివిధ పత్రికల్లో పని చేశారని, విశాఖలో ఎంతో మంది ఆయనతో సన్నిహిత సంబందాలు కలిగి ఉన్నట్లు శ్రీనుబాబు చెప్పారు.





# జర్నలిస్టుల సంక్షేమంపై సంఘ దృష్టి

జిల్లాలో ఉన్న పాత్రికేయుల సంక్షేమానికి జర్నలిస్ట్ సంఘాలు కృషి చేయాలని జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటిలు అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్ ) నూతన సంవత్సర - 2025 డైరీని ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఎమ్మెల్యే బడేటి చంటిలు వారి చేతుల మీదుగా వారి కార్యాలయాల్లో ఫిబ్రవరి 12న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ పాత్రికేయులకు చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని, ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే రీతిలో కమిటీ సభ్యులు చేస్తున్న సేవలు ఆదర్శనీయమని అన్నారు. అలాగే అడిషనల్ ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐలు ఆది ప్రసాద్, ఎండి హబీబ్ భాషాలు సంఘ నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు జబీర్ మాట్లాడుతూ నూతన కమిటీ ఏర్పడిన తర్వాత జిల్లాలో ఉన్న పాత్రికేయుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి తోటి జర్నలిస్టు మిత్రులకు ఆపదలో యూనియన్ అండగా ఉంటుందని భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటివరకు ఆరోగ్యపరంగా ఇబ్బందుల్లో ఉన్న పాత్రికేయులు సాధనాల మునీశ్వరరావు (నాని)కి, పగడం కళ్యాణ్ సతీమణి ఆసుపత్రిలో ఉండగా తక్షణ సాయం కింద కొంత మొత్తాన్ని అలాగే సజ్జి మ్యాచేస్ ఆరోగ్యంతో బాధ పడుతున్న సమయంలో కొంత మొత్తాన్ని, ఇటీవల చనిపోయిన పాత్రికేయులు సూర్య, మణికంఠ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కె. బాలశౌరి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ డి. జబీర్, వైవి. హరీష్, జిల్లా కమిటీ నాయకులు కె. సోమశేఖర్, ఎస్ రుషిరావు, టి వెంకట్రావు, డి సత్యనారాయణ, సిహెచ్ శ్రీనివాస్, ఏలూరు కమిటీ అధ్యక్షులు వీరఘుట్టం జయరాం, దొరబాబు, సభ్యులు సజ్జి మ్యాచెన్, చదలవాడ ప్రతావ్, మల్లికార్జునరావు, సతీష్, సన్నిలు ఉన్నారు.

# విశాఖలో మీడియా డైరీ ఆవిష్కరణ

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర డైరీని ఫిబ్రవరి 10న విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. ఫెడరేషన్ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ అర్బన్ అధ్యక్షుడు పి.నారాయణ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఈ సందర్భంగా డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జర్నలిస్టుల సంఘం నాయకులు గంట్ల శ్రీనుబాబు, పి.నారాయణలు మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా రాష్ట్ర కార్యవర్గం పూర్తిస్థాయి సమాచారంతో డైరీని ప్రచురించడం జరిగిందన్నారు. ఇక ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే జర్నలిస్టుల సమస్యలకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు మరోసారి పూర్తిస్థాయిలో తెలియజేస్తామన్నారు. ప్రధానంగా జర్నలిస్టులకు సంబంధించిన కమిటీల్లో సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని, అలాగే ప్రమాద బీమా పాలసీని పునురుద్దరించాలని, తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని, జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాల మాదిరిగానే పెన్షన్ సదుపాయాన్ని కల్పించాలని కోరనున్నట్లు వీరు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కార్యదర్శి జి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు రామకృష్ణ, పిల్లా నగేష్ బాబు,స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ కార్యదర్శి కెవి శర్మ, జాయింట్ సెక్రటర్లు రవిశంకర్, రాజశేఖర్, బ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ కార్యదర్శి కె.మధన్, సభ్యులు శ్రీలత, రేణుక పట్నాయక్, సతీష్‌బాబు, గోపినాథ్‌లతో పాటు పలువరు పాత్రికేయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం ఫెడరేషన్ లక్ష్యం

జర్నలిస్టుల సంక్షేమం ఫెడరేషన్ లక్ష్యం అని జాతీయ జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు చెప్పారు. నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో వున్న సమావేశ మందిరంలో ఆదివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్), ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ (ఎ.పి.బి.జె.ఎ) నర్సీపట్నం ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనుబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన సంఘాలు ఫెడరేషన్, బ్రాడ్ కాస్ట్ అని చెప్పారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్, ఇళ్ల స్థలాలు పొందే విధంగా కృషి చేస్తామన్నారు. ఐక్యత, సమష్టి కృషితోనే సమస్యల పరిష్కారం సాధ్యం అన్నారు. నర్సీపట్నం టౌన్ సిఐ జి.గోవిందరావు మాట్లాడుతూ తనకు జర్నలిస్టులతో సత్ససంబంధాలు వున్నాయని చెప్పారు. ఎప్పుడు సోదరభావంతో ఉంటామని, సోషల్ మీడియాలో జరిగే తప్పుడు ప్రచారాలకు మీడియా అడ్డుకట్ట వేయాలని ప్రజలను చైతన్యం చేసే బాధ్యత తీసుకోవాలన్నారు.



## నర్సీపట్నం నియోజకవర్గ సమావేశం

సమావేశంలో విశాఖ జిల్లా అధ్యక్షులు పి. నారాయణ మాట్లాడుతూ ఫెడరేషన్ జర్నలిస్టులకు అండగా ఉంటుందన్నారు. యూనియన్ సభ్యత్వం తీసుకున్నపుడే ప్రశ్నించే హక్కు ఉంటుందన్నారు. అనకాపల్లి జిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు బి.వెంకటేష్ మాట్లాడుతూ ఈ నెలలో అనకాపల్లిలో జిల్లా సమావేశం ఏర్పాటు చేస్తామని జర్నలిస్టులంతా ఐక్యంగా ఉన్నప్పుడే మన సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కార్యదర్శి బి. ఈశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలో ఫెడరేషన్ బలంగా ఉందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పాటు సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఫెడరేషన్, బ్రాడ్ కాస్ట్ నాయకులకు ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం సంక్రాంతి పర్వదినం సందర్భంగా జర్నలిస్టులకు నూతన వస్త్రాలు, స్వీట్స్ వంపిణి చేశారు. సమావేశంలో విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాస్, ఏపీబిజెఏ విశాఖ జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కింతాడ మదన్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎస్వి ప్రసాద్, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి. ప్రసాద్, కార్యదర్శి, ఎం. రాజు, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ పరిధిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.






# జర్నలిస్టుల హక్కుల సాధనకు ఉద్యమాలే శరణ్యం

జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు నడపాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కవరకుంట్ల జయరాజ్, చిత్తూరు జిల్లా ఎన్నికల అధికారి చల్లా జయచంద్ర, జిల్లా నాయకులు బాలసుబ్రమణ్యం పిలుపునిచ్చారు. పుంగనూరులోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో నియోజకవర్గ జర్నలిస్టుల మహాసభ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు పెరిగిన నేపథ్యంలో వారి రక్షణకు ప్రత్యేక చట్టం అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం గతంలో ప్రకటించిన విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి వంద కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు అందించే అక్రిడేషన్ నిబంధనలను సరళీకృతం చేయాలని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం మరింత కృషిచేసి ఇంటి స్థలాలను మంజూరు చేయాలని కోరారు జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో 50 శాతం రాయితీ ఇచ్చే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు. జర్నలిస్టు ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం పుంగనూరు ఏపీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగింది. ఈ ఎన్నికలు స్థానిక గోకుల్ ఫంక్షన్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి చల్లా జయచంద్ర అధ్యక్షతన జరిగాయి.

**పుంగనూరు కార్యవర్గం**

ఈ ఎన్నికల్లో పుంగనూరు నియోజకవర్గం కమిటీ గౌరవాధ్యక్షులుగా జీఆర్ మురళి, అధ్యక్షుడు ఎస్ఆర్ సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి సివిఆర్, మల్లెల గిరిబాబు మనం కార్యదర్శి పిఏ హిదాయితుల్ల,ఆర్గనైజింగ్ కార్యదర్శి రామారావు, సహాయ కార్యదర్సులుగా ఎల్ నాగరాజు, లక్ష్మీనారాయణ, ఏం బాబు, లక్ష్మీ ప్రసాద్, అమ్మినేని గుర్రప్ప, కోశాధికారి భాను ప్రకాష్, లీగల్ అడ్వైజర్ డాక్టర్ తల్లా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా గిరీష్ కర్నాల్డ్, రెడ్డప్ప, కృష్ణమూర్తి, నూరేషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తామని నూతన కమిటీ హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో జిల్లా కమిటీ కో కన్వీనర్ సలీం, సైఫుల్ల, బాలు, ఆంధ్రజ్యోతి మురళి, గిరి శేఖర్ ముత్యాలు, రామనాథం తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్టు సత్యనారాయణ కన్నుమూత

మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ జర్నలిస్ట్ ఆర్ సత్యనారాయణ అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన ఉదయంతో పాటు వివిధ దినపత్రికల్లో విలేకరిగా పనిచేశారు. మెదక్ జిల్లాలో తెలంగాణ ఉద్యమం బలోపేతం చేయడంలో జర్నలిస్టుగా ముందువరసలో నిలిచారు. ఆయన సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్రసమితి అధ్యక్షులు కె.చంద్రశేఖరరావు ఎమ్మెల్సీ పదవికి ఎంపిక చేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సత్యనారాయణ మృతి పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య, కోశాధికారి ఎ.అమరయ్య, తెలంగాణ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్‌లు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.



# జర్నలిస్టు గోపీనాథరెడ్డి ఆకస్మిక మృతి

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గోపీనాథరెడ్డి అనారోగ్యంతో ఆకస్మికంగా ఫిబ్రవరి 14న మృతి చెందడం బాధాకరమని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్ ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి ప్రకాశ్ రెడ్డి, షేక్ సలీం తెలిపారు. తవణంపల్లి మండలం, తొడతర గ్రామానికి చెందిన గోపీనాథరెడ్డి అలియాస్ గోపి గతంలో సివిఆర్ న్యూస్ ఎన్టీవీలకు రిపోర్టర్ గా అందించిన సేవలు అమోఘమని కొనియాడారు. ఏ పని అయినా అంకితభావంతో పనిచేసే గోపి మరణం పత్రికా లోకానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మృతికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్ ) జిల్లా శాఖ కార్యవర్గం సంతాపం తెలియజేస్తోందన్నారు.

# కెమెరామెన్ సురేంద్ర మృతి

కర్నూలులో ఏబీఎన్ కెమెరామెన్‌గా పనిచేస్తున్న సురేంద్ర (చిన్న) గుండె పోటుతో ఫిబ్రవరి 4వ తేదీ మృతి చెందారు. సురేంద్ర మరణించిన సమాచారం తెలిసిన వెంటనే ఫెడరేషన్ నాయకులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. యువకుడు, చురుకైన వ్యక్తిగా అందరికి కలుపుగోలుగా ఉండే యుక్తవయస్కుడైన సురేంద్ర చిన్న వయసులోనే అకాలమరణం జీర్ణించుకోలేని సంఘటన అని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరంట్లప్ప, జిల్లా కన్వీనర్ నాగేంద్ర, నాయకులు ఎర్రమల సురేంద్ర భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అతిచిన్న వయసులో ఇలాంటి ఘటన మనసును కలిచివేసిందని ప్రతి జర్నలిస్ట్ వృత్తి రీత్యా ఎలాంటి ఒత్తిడి ఉన్న ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులంతా ఆ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ప్రభుత్వం సురేంద్ర కుటుంబాన్ని ఆదుకుని ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా వారి జీవితం సాగేందుకు వీలైన ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.



# జర్నలిస్టు సలీం ఆత్మహత్య?!



కాకినాడ జిల్లాకు చెందిన జర్నలిస్టు నిఘా సంపాదకుడు సలీం గోదావరి కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సామర్లకోట భీమేశ్వరాలయం కొత్త వంతెన పైనుంచి గోదావరి కాలువలో దూకి పెదపూడి మండలానికి చెందిన పాత్రికేయుడు షేక్ సలీం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అతని కోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. పెదపూడి గ్రామానికి చెందిన షేక్ సలీం పలు పత్రికలతో పాటు పలు మీడియా ఛానళ్లలో పనిచేశారు. దానిలో భాగంగానే కొంతకాలం పాటు సలీం సామర్లకోట పట్నంలోని ఇస్మాయిల్‌నగర్‌లో నివసించారు. అయితే సలీంవెంట ఉన్న ఒక మహిళకు తన సెల్‌ఫోన్ ఇచ్చి గోదావరి కాలువలో దూకినట్టు తెలిసిందని పోలీసులు తెలిపారు. సలీం గోదావరి కాలువలో దూకడాన్ని భీమేశ్వర ఆలయం వద్దనుంచి వస్తున్న ఒక కానిస్టేబుల్ గమనించి స్థానిక సిఐ కృష్ణ భగవాన్‌కు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న స్థానిక సిఐ కృష్ణ భగవాన్ సంఘటనా స్థలానికి చేరుకొని సలీం భార్య ఈశ్వరికి సమాచారం అందించారు. అయితే ఆయన మృతిపై కుటుంబ సభ్యులు, జర్నలిస్టులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సమగ్ర విచారణ జరిపి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. సామర్లకోట జనవరి 9వ తేదీన గోదావరి కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్న జర్నలిస్ట్ నిఘా ఎడిటర్ షేక్ సలీం మృతదేహం, ఎట్టకేలకు సామర్లకోట నుండి కాకినాడ దారిలో వెళ్లే పెట్రోల్ బంక్ ఎదురుగా జనవరి 29న తేలింది. సలీం మృతదేహం కోసం పోలీసులు ప్రత్యేక బృందాన్ని పెట్టి గాలించారు. సలీం ఫెడరేషన్ తూర్పుగోదావరి జిల్లా ఉమ్మడి కార్యదర్శిగా పనిచేశారు. ఆయన మృతి పట్ల ఫెడరేషన్ ఉపాధ్యక్షులు వి.నవీన్‌రాజ్, జిల్లా కమిటీ కార్యదర్శి ఎం.లక్ష్మణ్‌లు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.



# ఆంధ్రజ్యోతి విలేకరి రమేష్ మృతి

హైదరాబాద్ లోని అమీర్ పేటలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఎర్రం రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆయన బౌతిక కాయాన్ని వెంగళ రావు నగర్‌లో నివాసం ఉంటున్న ఇంటికి తీసుకువెళ్ళి అక్కడి నుంచి ఆయన స్వస్థలం నరసరావుపేట దగ్గర జొన్నలగడ్డకు తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. రమేష్ యూసుఫ్ గూడ ఏరియా ఆంధ్రజ్యోతి రిపోర్టర్‌గా పనిచేస్తున్నాడు. గతంలో దాదాపు 12 ఏళ్ళ పాటు ఈనాడులో బేగంపేట ఏరియా రిపోర్టర్ గా పనిచేశారు. రమేష్‌కు భార్య ఇద్దరు పిల్లలు. రమేష్ మృతి పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్ట్సు తెలంగాణ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# కర్నూలు విశాలాంధ్ర విలేకరి కన్నుమూత



కర్నూలు విశాలాంధ్ర విలేకరి హనుమంతు ఆకస్మికంగా మరణించారు. అందరితో స్నేహభావంతో మెలిగే హనుమంతు మృతి కర్నూలులోని జర్నలిస్టు మిత్రుల్లో విషాదాన్ని నింపింది. హనుమంతు ఆకస్మిక మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్సు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి టి.మద్దులేటి, కార్యవర్గసభ్యులు బి.గోరంట్లప్ప, కర్నూలు జిల్లా కన్వీనర్ కె.నాగేంద్ర ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి ఆయన కుటుంబసభ్యులకు సానుభూతిని తెలియజేశారు.




చిత్తూరులో ఫిబ్రవరి 2వ తేదీ
జరిగిన ఫెడరేషన్ జిల్లా తొలి
కార్యవర్గ సమావేశం

కాకినాడలో జరిగిన
ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ
సమావేశ దృశ్యం








తెనాలిలో ఫెడరేషన్ డైరీని ఆవిష్కరించిన సబ్ కలెక్టర్ సంజన సింహా

# ప్రజాశక్తి విలేకరి రామారావుపై జరిగిన దాడిని ఖండిస్తూ ఫెడరేషన్ ఆధ్వర్యంలో

# రాష్ట్రవ్యాప్తంగా సాగిన ఆందోళన





















